TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | శుక్రవారం మే 22, 2026 | సంపుటి : 01 సంచిక : 113 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

## కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్' ఖాతా నిలిపివేత




2లో

- సీజేపీ ఎక్స్ ఖాతా భారత్‌లో నిలిపివేత
- వారం రోజుల్లోనే 2 లక్షల ఫాలోవర్లు
- ఇన్‌స్టాలో 14 మిలియన్లకు పైగా ఫాలోవర్స్
- బోస్టన్ యూనివర్సిటీ విద్యార్థి అభిజిత్ దీప్కే ప్రారంభం
- సీజేఐ వ్యాఖ్యల నేపథ్యంలో సటైరికల్ క్యాంపెయిన్
- సీజేపీ వెబ్‌సైట్ కూడా ప్రారంభం

## రన్‌వేను తాకిన విమానం తోక భాగం..

### తప్పిన ప్రమాదం




- బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది
- ల్యాండింగ్ సమయంలో రన్‌వేను తాకిన విమానం తోక భాగం
- విమానంలో 186 మంది ప్రయాణికులు
- సురక్షితంగా ల్యాండ్ కావడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు
- తనిఖీల కోసం విమానాన్ని నిలిపివేసిన అధికారులు
- ఢిల్లీకి తిరుగు ప్రయాణం రద్దు

2లో


## వేంకటేశ్వరుని కిరీటం ఎక్కడ?.. తాకట్టు వ్యవహారంపై విచారణ



ట్రస్ట్‌బోర్డు సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతున్న దేవాదాయశాఖ ఏసీ లలిత

గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి ఓ భక్తుడు సమర్పించిన వజ్రసహిత సువర్ణ కిరీటం మాయంపై దేవాదాయశాఖ విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంపై దేవాదాయశాఖ అధికారులు స్పందించారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత ఆలయానికి చేరుకుని అర్చకుడి నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం ట్రస్ట్ కార్యాలయం తాళాలు, రికార్డులు అడిగారు. ట్రస్ట్‌లోని 31 మంది సభ్యులు అందుబాటులో లేమని ఫోన్‌లో సమాధానం ఇవ్వడంతో ఏసీ విస్మయం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో ▶

## బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి



2లో



## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు**



సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ.

## తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలకు జూన్ 1వరకు గడువు




- తెలంగాణ రక్షణ సేన పార్టీపై అభ్యంతరాలకు ఈసీ అవకాశం
- జూన్ 1లోపు అభ్యంతరాలు పంపాలని సూచన
- కొత్త పార్టీ ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత
- పార్టీ వివరాలతో పత్రికల్లో బహిరంగ ప్రకటన
- బంజారాహిల్స్ చిరునామాగా నమోదు
- ఈసీ నిబంధనల ప్రకారం ప్రక్రియ కొనసాగింపు
- అభ్యంతరాలను ఈసీ కార్యదర్శికి పంపాలన్న సూచన

2లో

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి




2లో

- విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి
- 8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ తర్ఫీదు
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు
- ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక

## నిప్పుల కుంపటిగా తెలుగు రాష్ట్రాలు..

### పిడుగురాళ్లలో 48 డిగ్రీలు



ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. జిల్లాల వారీగా నమోదైన అత్యధిక ఉష్ణోగ్రతల వివరాలు కింది పట్టికలో..

## హైదరాబాద్‌లో కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు మార్చాలి: వీహెచ్



హైదరాబాద్: నగరంలో పలుచోట్ల విద్యుత్ వైర్లను మార్చాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కోరారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. "పలు ప్రాంతాల్లో నిజాం కాలంలో వేసిన విద్యుత్ వైర్లు ఇప్పటికీ ఉన్నాయి. పాత వైర్ల వల్ల కొన్నిచోట్ల షార్ట్ సర్క్యూట్ జరుగుతోంది. ఇన్సూరెన్స్ లేని వాళ్లకు చాలా నష్టం కలుగుతోంది. కొత్త వైర్లు వేయాలని వ్యాపారులు కోరుతున్నారు. దీంతో ప్రమాదాలు తగ్గి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించవచ్చు. కొత్త వైర్లు వేసేలా భట్టి విక్రమార్క చర్యలు తీసుకోవాలి"అని కోరారు.

## విశాఖలో 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం: ఎంపీ శ్రీభరత్



దిల్లీ: విశాఖలో మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి సంబంధించి 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద జీవీఎంసీ ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపినట్టు చెప్పారు. రూ.1,501.03 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మధురవాడ జోన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.658.61 కోట్లు, మధురవాడ జోన్‌లో స్మార్ట్ తాగునీటి సరఫరా వ్యవస్థ కోసం రూ.725.18 కోట్లు, బల్క్ అండ్ సెమీ బల్క్ నీటిసరఫరా వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.117.24 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టులు విశాఖపట్నం పట్టణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.

# సంపాదకీయం

## ఆ జ్ఞాననిధులను విస్మరిస్తే వినాశనమే!

‘ఉత్తమ భావాలు అన్ని వైపుల నుంచి రావాలి’ అని విశ్వసించిన మన పూర్వీకులు అభివృద్ధిపరిచిన జ్ఞాన వ్యవస్థలను గుడ్డిగా ఆరాధించడమో లేదా పూర్తిగా తిరస్కరించడమో జరుగుతోంది. ఇవి ఆలోచనారహిత వైఖరులు. భారతీయ జ్ఞాన వ్యవస్థల పట్ల అటువంటి ప్రతిస్పందనలు వివేకవంతమైనవి కావని ఇటీవలి రెండు నూతన పుస్తకాలు సూచించాయి. పురాతన భారతీయుల శాస్త్రీయ విజ్ఞానాన్ని, తాత్విక భావప్రవంతిని అల్లా టప్పా గా భావించకుండా గంభీరమైన మేధో నిబద్ధతతో మనం వాటిని శోధించి తీరాలని కూడా ఆ పుస్తకాలు నొక్కి చెప్పాయి. ఈ మేధా కర్తవ్యాన్ని ఎలా చేయాలో, ఎలా చేయకూడదో కూడా అవి నిర్దేశించాయి.

భారతీయ ఉన్నత విద్యా జగత్తులో ఇప్పుడు విస్తృతంగా చర్చిస్తున్న విషయం భారతీయ జ్ఞాన వ్యవస్థలు (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్-- ఐకేఎస్). ప్రతి విశ్వవిద్యాలయమూ ఐకేఎస్ సంబంధిత సదస్సును నిర్వహించి దాని వివరాలను సచిత్రంగా, సవివరంగా తమ వెబ్‌సైట్‌పై ఉంచుతున్నది. విద్యావేత్తలూ పురాతన భారతీయ జ్ఞాన సంచయంలో ఒక వినూత్న సత్యాన్ని ఆవిష్కరించేందుకు ఆరాటపడుతున్నారు. తమ పరిశోధనా కృషి, ఐకేఎస్ మధ్య ఉన్న సంబంధాన్ని సగర్వంగా చెప్పుకుంటున్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థలపై ఉన్నత విద్యా ప్రపంచంలో వెల్లివిరుస్తున్న ఈ అభిమానం సహజమైనదేనా? మేధో అంతః ప్రేరణల జనితమేనా? కాదు, కానే కాదు. ప్రభుత్వం పురికొల్పిన విద్యాసక్తి అది. పురాతన భారతీయుల జ్ఞానాన్ని ఆధునిక పాఠ్యాంశాలలో భాగంగా చేసేందుకై భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధన, బోధనను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

ప్రభుత్వం పనిగట్టుకుని ప్రోత్సహిస్తున్న భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధనా కార్యకలాపాల ప్రహసనంపై తీవ్ర విమర్శనాత్మక ప్రతిస్పందనలు అనివార్యంగా వ్యక్తమవుతున్నాయి. దేశ ప్రజల్లో ‘వైజ్ఞానిక దృక్పథం’ను పెంపొందించాలని అభిలషిస్తున్నవారు పురాతన భారతీయ జ్ఞానం అశాస్త్రీయమైనదని, అర్థరహితమైనదని కొట్టివేస్తున్నారు. జ్ఞాన సంప్రదాయాలకు ప్రభుత్వం అంత ప్రాధాన్యమివ్వడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. కుల వ్యవస్థను వ్యతిరేకించేవారు బ్రాహ్మణీయ ప్రపంచ దృక్పథాన్ని సమస్త భారతీయులపై రుద్దే ప్రయత్నమే ఐకేఎస్‌ను ప్రోత్సహించడమని నిరసిస్తున్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నవారు నిరంకుశ పాలనా ధోరణులపై నిరసన ప్రబలకుండా అదుపు చేసేందుకే ఐకేఎస్ పేరిట మిథ్యా జాతీయ స్వాభిమానాన్ని పెంపొందిస్తున్నారని దుయ్యబడుతున్నారు. ఐకేఎస్‌కు అనుకూలంగా ప్రభుత్వం ఎంత ఎక్కువగా వాదిస్తే ప్రగతిశీల, ఉదారవాద విద్యావంతులు అంత ఎక్కువగా భారతీయ జ్ఞాన వ్యవస్థ అనే భావనను పరిహసిస్తున్నారు. ప్రభుత్వ వాదన ఎలా ఉన్నప్పటికీ ఐకేఎస్‌ను ఈ విధంగా అపహసించడం, తిరస్కరించడం తీవ్ర మేధాపరమైన, రాజకీయ తప్పిదమే అవుతుంది, సందేహం లేదు.

సరే, ఆధునిక మానవ జ్ఞానచరిత్ర తన స్వీయ చరిత్రే అని పాశ్చాత్య ప్రపంచం భావిస్తోంది. మానజ్ఞానానికి ఏకైక భండారం తమ మేధ అని పాశ్చాత్య దేశాలు మిడిసిపడుతున్నాయి. అహంకరిస్తున్నాయి. ఇది పూర్తిగా చారిత్రక అసంబద్ధం. ప్రాచ్య ప్రపంచం ముఖ్యంగా భారతదేశం ఆ అసంగతాన్ని ఎలా విశ్వసిస్తుంది? సహిస్తుంది? తాము పుట్టి పెరిగిన మాతృభూమి జ్ఞాన వనరులు, మేధో సంప్రదాయాలపై రేపటి తరాలకు అవగాహన లేకుండా చేయడం సాంస్కృతిక వినాశనానికి దారితీస్తుంది. వేల సంవత్సరాల భారతీయ సాంస్కృతిక, నాగరికతా వారసత్వాన్ని మరచిపోవడం లేదా వాటికి దూరమవడం నిస్సందేహంగా రాజకీయ తప్పిదం అవుతుంది. వలసపాలన నుంచి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న నాటి నుంచి మన మేధా సంప్రదాయాలను ఉపేక్షించామన్న గర్హనీయ వాస్తవాన్ని అంగీకరించడం ద్వారా భారతీయ జ్ఞాన వ్యవస్థలతో మన బాంధవ్యాన్ని అధునాతనం చేసుకోవడం ప్రారంభమవ్వాలి. భావాలలో స్వరాజ్య సాధనకు సంబంధించిన అజెండాలో భారతీయ జ్ఞానవనరుల పునరుద్ధరణ, పునర్నిర్మాణం అంతర్భాగమవ్వాలి. మేధోపరమైన, సాంస్కృతిక స్వీయ నిర్ణయాధికారమే నిజమైన స్వాతంత్ర్యం అనేది మనం విస్మరించకూడదు.

ఐకేఎస్‌తో సమస్య దాని మౌలిక భావన కాదు, దాని రూపకల్పనే అని చెప్పక తప్పదు భారతీయ జ్ఞాన వ్యవస్థల పరిశోధనకు ప్రభుత్వం నిర్దేశించిన విధానం భావనాత్మకంగా లోపభూయిష్టమైనది. దానికి సమగ్ర దృక్పథం కొరవడింది. పైగా పలు కుదింపులతో దాని పరిధి సంకుచితమయింది. భారతీయ జ్ఞాన వ్యవస్థలను ప్రాచీనకాలపు అవశేషాలుగా పరిగణించడం మొట్టమొదటి పెద్ద కుదింపు. సజీవ, చైతన్యశీల భారతీయ జ్ఞాన సంప్రదాయాలు పురాతన యుగాలలో మాత్రమే వర్ధిల్లాయా? సుదూర గతంపైన మాత్రమే దృష్టి సారించడం రెండో కుదింపు. ముస్లిం, బ్రిటిష్ పాలనా యుగాలలో సమున్నతంగా జరిగిన మేధో కృషిని ఐకేఎస్ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. జ్ఞాన వ్యవస్థలను కేవలం రాతపూర్వక గ్రంథాలకే పరిమితం చేయడం మూడో కుదింపు. వ్యవసాయం, నేత కార్మికులు, చేతి వృత్తుల వారి దైనందిన కార్యకలాపాలలో నిక్షిప్తమై ఉన్న ఆచరణాత్మక, నిగూఢ జ్ఞానాన్ని విస్మరించడం సమంజసం కాదు. గ్రామీణ సమాజాలలో నేటికీ ఆ జ్ఞాన సంప్రదాయాలు ప్రయోజనకరంగా వర్ధిల్లుతూనే ఉన్నాయి. వాటిని ఉపేక్షిస్తే నష్టం వాటిల్లేది ఎవరికి? ఐకేఎస్ పరిగణనలోకి తీసుకుంటున్న పురాతన గ్రంథాలు పూర్తిగా బ్రాహ్మణీయ మేధో సంప్రదాయానికి చెందినవే కావడం నాలుగో కుదింపు. ప్రాంతీయ, దేశీ సంప్రదాయాలను శోధించక పోవడం సరికాదు. భారతీయ జ్ఞాన వ్యవస్థలను ఆధునిక పాశ్చాత్య ప్రమాణాలు, దృక్కోణాల పరంగా మూల్యాంకనం చేయడం ఒక పెద్ద పొరపాటు. ఇది సత్యావిష్కరణకు ఎలా దోహదం చేస్తుంది?

సరే, ఇప్పుడు నేను తొలుత ప్రస్తావించిన రెండు కొత్త పుస్తకాల గురించి వివరంగా నివేదిస్తాను. వాటిలో మొదటిది 2025లో ప్రచురితమైన ‘భారత్ కి సారస్వత్ సాధన’. భారతీయ మేధో సంప్రదాయాలతో మనం మమేకమయ్యే మార్గాన్ని ఇది నిర్దేశించింది. రచయిత రాధా వల్లభ్ త్రిపాఠి మన కాలపు ప్రముఖ సంస్కృత విద్వజ్ఞుడు. సంస్కృత భాషలోని వందకు పైగా సాహిత్య, తాత్విక ఉద్గ్రంథాలకు అనువాదాలు చేశారు, విపుల వ్యాఖ్యానాలు వెలయించారు. క్రీస్తుపూర్వం 1000 సంవత్సరం నుంచి క్రీ.శ. 20వ శతాబ్ది దాకా 19 మంది మహాకవులు, మహాదార్శనికుల మేధో కృషి గురించి విపులంగా వివరించిన పుస్తకమే ‘భారత్ కి సారస్వత్ సాధన’. భారతదేశంలో జ్ఞానం, సాహిత్య సృష్టి ఎలా సాగిందో త్రిపాఠి నేటి పాఠకులకు సుబోధకం చేశారు. సమాజానికి మేధస్సును, నైతికతను అందించిన మహాకవులు, దార్శనికుల రచనల పాధాన్యాన్ని, వర్తమాన ప్రాసంగికతను వివరించారు. ఈ క్రమంలో కొన్ని ఇబ్బందికరమైన సత్యాలను కప్పిపుచ్చేందుకు ఆయన ప్రయత్నించలేదు. ఇది గమనార్హం, ప్రశంసనీయం. పాశ్చాత్య సంస్కృత విద్వాంసులను గౌరవిస్తూనే వారి మేధా కృషిని నిశితంగా పరిశీలించారు. తన అభిప్రాయాలను నిష్కర్షగా తెలిపారు. భారతీయ జ్ఞానసంప్రదాయాల పట్ల తన ప్రగాఢ అభిమానాన్ని వ్యక్తం చేస్తూనే ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఐకేఎస్ ప్రాజెక్టులో భాగమయ్యేందుకు ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.

రెండో పుస్తకం ‘అల్లమ ప్రభు అండ్ శైవ ఇమాజినేషన్’. ఇది కూడా 2025లోనే ప్రచురితమైనది. భారతీయ మేధా చరిత్రలో మరొక ముఖ్యభాగమైన బ్రాహ్మణేతర, సంస్కృత భాషాయేతర సంప్రదాయాలపై ఈ పుస్తకం దృష్టి నిలిపింది. రచయిత డీఆర్ నాగరాజ్ కన్నడ మేధావి. స్వతంత్ర భారతదేశంలో సమగ్ర సాంస్కృతిక విమర్శకులలో ఆయన అగ్రగణ్యుడు. నాగరాజ్ కన్నడంలో రాసిన ఆ పుస్తకం ఆయన మరణానంతరం 1999లో ప్రచురితమయింది. రెండున్నర దశాబ్దాల అనంతరం ఆ కన్నడ పుస్తకానికి ఎన్ఎస్ గండూర్ ఆంగ్లానువాదం వెలువడింది. 12వ శతాబ్ది వీరశైవ ఉద్యమంలో ప్రముఖ వచనకారుడు అయిన అల్లమ ప్రభు గురించిన పుస్తకమిది. కవిగా, తాత్వికుడుగా అల్లమ ప్రభు విశిష్టతను వివరించడంలో భారతీయ సాహిత్య తత్వశాస్త్ర చరిత్ర రచనా రీతులు అట్టడుగు వర్గాల వారి ఆలోచనా శైలులను విస్మరించడాన్ని నాగరాజ్ విమర్శించారు. భావ చిత్రాలు, రూపకాలంకారాలతో అల్లమ ప్రభు మొదలైన అణగారిన వర్గాల విద్వజ్ఞుల విశిష్ట దేశీయ కల్పనా ప్రతిభను సంప్రదాయ పండితులు గుర్తించలేదని నాగరాజ్ నిక్కచ్చిగా చెప్పారు. పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాన్ని కాకుండా కశ్మీర్ తాత్వికుడు అభినవగుప్త శైవ మీమాంస సంప్రదాయాల ఆధారంగా అల్లమ ప్రభు వచనాలను నాగరాజ్ పరిశీలించి వాటికి వినూత్న భాష్యాలు చెప్పారు.

# ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ÷-దదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో

సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు.

అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరించారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్ట్

**ఇన్‌ఫ్లుయర్లు సామాజిక బాధ్యతతో తీసుకోవాలి**

**డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై చైతన్యం కల్పించాలి**

**త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం**

**ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు**

**'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

:‘పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం‘ అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక’లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ఎ÷-లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగు పరుస్తామని చెప్పుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్ధేశర చేశారు. పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. ‘మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు‘ అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు.

తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరపున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన

# కాక్రోచ్ జనతా పార్టీ ‘ఎక్స్’ ఖాతా నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ (జపీూ) ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపివేశారు. అనధికారిక పొలిటికల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిన వారం రోజుల్లోనే తమ ‘ఎక్స్’ ఖాతాను నిలిపివేశారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తెలిపారు. ఎక్స్ ఖాతా నిలిపివేసే సమయానికి ఆ ఖాతాకు దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మరోవైపు, కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సీజేపీకి చెందిన ఇన్‌స్టా ఖాతాను 14 మిలియన్ల మందికి పైగా ఫాలో అవుతుండటం గమనార్హం. సీజేపీ పేరిట వెబ్‌సైట్ కూడా ప్రారంభించారు. కొంత మందిని బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలోనే సటైరికల్‌గా కాక్రోచ్ జనతా పార్టీ అనే వేదిక పుట్టుకొచ్చింది. ఈ ఆన్‌లైన్ ప్రచార కార్యక్రమాన్ని అభిజీత్ దీప్కే అనే యువకుడు ప్రారంభించారు. అమెరికాలో బోస్టన్ యూనివర్సిటీలో ఇటీవలే పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఈ పార్టీలో చేరేందుకు కావాల్సిన అర్హతలు, మ్యానిఫెస్టో, విజన్‌ను తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అయితే తన వ్యాఖ్యలను మీడియాలోని కొన్ని వర్గాలు వక్రీకరించాయంటూ సీజేఐ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే.

**కాక్రోచ్ ఈజ్ బ్యాక్..**

కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాను నిలిపివేసిన వెంటనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ మరో కొత్త ఖాతాను క్రియేట్ చేసింది. “నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. దాంతో ఇలాంటిది ఏదో ఉంటుందని ఊహించాం. ఇప్పుడు మేం ‘కాక్రోచ్ ఈజ్ బ్యాక్’ అనే ఎక్స్ ఖాతాను ప్రారంభించాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకుంటాం” అని సీజేపీ అభిజీత్ వెల్లడించారు. ఈ ఖాతాను క్రియేట్ చేసిన గంటలోపే 16వేలమందికిపైగా ఫాలో అవుతున్నారు.

# రన్‌వేను తాకిన విమానం తోక భాగం..

మొదటిపేజీ తరువాయి

ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. దిల్లీ నుంచి వచ్చిన విమానం బెంగళూరు ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా దాని తోక భాగం రన్‌వేను తాకింది. అయితే, సురక్షితంగా ల్యాండ్ కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విమానంలో 186 మంది ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో విమానాన్ని తనిఖీల నిమిత్తం నిలిపివేశారని అధికారులు తెలిపారు. ఈ కారణంగా దిల్లీకి ఆ విమాన తిరుగు ప్రయాణం రద్దయిందని చెప్పారు.ఎయిరిండియా విమానయాన సంస్థ ఈ ఘటనను ధ్రువీకరించింది. దీనిపై దర్యాప్తు నిర్వహిస్తామని తెలిపింది. ఈ ఘటనతో ప్రభావితమైన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. బెంగళూరులోని తమ బృందాలు అవసరమైన సాయాన్ని అందిస్తున్నాయని పేర్కొంది. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని.. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే అత్యంత ప్రాధాన్య అంశమని తెలిపింది.

**కాక్రోచ్ జనతా పార్టీ ‘ఎక్స్’ ఖాతా నిలిపివేత**

“ఎయిరిండియా విమానం ల్యాండింగ్‌కు సమీపిస్తున్న సమయంలో.. అప్పుడే ఓ బోయింగ్ 747 విమానం టేకాఫ్ తీసుకుంది. ఆ బోయింగ్ విమానం ఇంజిన్ల ధాటికి అక్కడ విండ్ టర్బులెన్స్ ఏర్పడింది. దీంతో విమానం ల్యాండింగ్ విషయంలో సమస్య ఉత్పన్నమైంది” అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# వేంకటేశ్వరుని కిరీటం ఎక్కడ?.. తాకట్టు వ్యవహారంపై విచారణ

మొదటిపేజీ తరువాయి

దాత కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. ఇవాళ మధ్యాహ్నంలోపు విచారణ నివేదిక అందించాల్సి ఉండటంతో .. అసిస్టెంట్ కమిషనర్ లలిత దేవస్థానంలోనే వేచి ఉన్నారు. ఆలయ కమిటీ.. దేవాదాయ శాఖ పరిధిలో లేకపోవడంతో ట్రస్టు బోర్డుపై చర్యలు తీసుకోలేకపోతున్నామని ఏసీ తెలిపారు. ఈ వ్యవహారం ముదరడంతో బంగారం తాకట్టు వ్యాపారి పరారీలో ఉన్నాడు. తన ఖాతాలోకి తాకట్టు డబ్బులు పంపితేనే.. ఊర్లోకి వస్తానంటూ మధ్యవర్తుల ద్వారా ట్రస్టుబోర్డుకి సమాచారం అందించారు.

**కిరీటం మాయం.. వెలుగులోకి ఇలా..**

గుడివాడలోని ఆర్యవైశ్య కల్యాణ మండపానికి చెందిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి 2025 జనవరిలో మాటూరి సుబ్బారావు రూ.70లక్షల విలువైన వజ్రాలు పొదిగిన 461 గ్రాముల బంగారు కిరీటాన్ని బహూకరించారు. సుబ్బారావు ఇటీవల ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోగా కిరీటం కనిపించలేదు. ఆలయ కమిటీ నేతల్ని అడిగితే బ్యాంకు లాకరులో ఉందని చెప్పారు. మరోసారి ఆలయానికి వెళ్లి.. ‘ఓసారి కిరీటాన్ని అలంకరించండి. 81 ఏళ్ల వయసు గలవాడిని, కిరీటంతో స్వామిని చూడాలని ఆశగా ఉంది’ అని కోరితే.. మళ్లీ వేరే బ్యాంకు లాకరులో ఉందన్నారు. దీంతో సుబ్బారావు ఆరా తీయగా.. కల్యాణ మండపం ఆధునికీకరణకు కిరీటాన్ని కుదువ పెట్టినట్లు తెలిసి హతాశుడయ్యారు.

# బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు హైకోర్టు అనుమతించింది. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఈనెల 8న పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈనెల 15న వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. 16న భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్ ఉపసంహరణకు ఆయన తరఫున న్యాయవాది అనుమతి కోరారు. న్యాయవాది విజ్ఞప్తి మేరకు హైకోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది.

# తెలంగాణ రక్షణ సేనపై

## అభ్యంతరాలకు జూన్ 1వరకు గడువు

మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ రక్షణ సేనపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 1వ తేదీలోపు చెప్పుకోవచ్చని కేంద్ర ఎన్నికలసంఘం పేర్కొంది. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కొత్త పార్టీ ఏర్పాటు గురించి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మే 1వ తేదీన ది ఎకో ఆఫ్ ఇండియా పత్రికలో ఇంగ్లిష్‌లో, మే 3న ఆజ్ అన్న హిందీపత్రికలో బహిరంగ ప్రకటన ఇచ్చారు. అందులో పార్టీ చిరునామా, ప్రెసిడెంట్ (కల్వకుంట్లకవిత) వైస్‌ప్రెసిడెంట్ (రూప్‌సింగ్ లఖావత్), జనరల్ సెక్రటరీ (దేవనపల్లి రామయగారి అనిల్‌కుమార్), ట్రెజరర్ (అరుణ్‌కుమార్), జాయింట్ ట్రెజరర్ (పొనుగోటి పవన్‌కుమార్)ల పేర్లు ఇచ్చారు. బంజారాహిల్స్ రోడ్డు నెం.14, సర్వే నెంబర్ 129/54లోని 8-2-316/హెచ్ ఇంటినెంబర్‌ను చిరునామాగా పేర్కొన్నారు. ఈ పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలుంటే కారణాలతో సహా కేంద్ర ఎన్నికలసంఘం కార్యదర్శి (రాజకీయపార్టీల వ్యవహారాలు)కి 30రోజుల్లోపు పంపాలని ఈ ప్రకటనలో పిలుపునిచ్చారు. దీని ప్రకారం జూన్ 1వరకు అభ్యంతరాలు పంపుకోవడానికి వీలున్నట్లు కేంద్ర ఎన్నికలసంఘం తెలిపింది.

# టేకులపల్లి ఎంఈఓపై కలెక్టర్ కు పిర్యాదు.

**•సెన్సెస్ 2027 విధుల కేటాయింపులో జరిగిన అవినీతి అవకతవకల పై నిగ్గు తేల్చాలని టీఎస్ యుటిఎఫ్ డిమాండ్......**

మన మహతి న్యూస్ పాల్వంచ

టేకులపల్లి మండల విద్యాశాఖాధికారి ఎ. జగన్ సెన్సెస్-2027 విధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించకుండా ఇష్టానుసారంగా డ్యూటీలు కేటాయించారని టీఎస్ యూటీఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆరోపించింది. సీనియారిటీ జాబితా ఇవ్వకుండా 1997, 1998, 2000 డీఎస్సీ సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి జూనియర్లకు సూపర్వైజర్ బాధ్యతలు అప్పగించారని పేర్కొంది. 2024 ప్రమోషన్ పొందిన వారికి సూపర్వైజర్ డ్యూటీలు ఇవ్వడం, ఇటీవలే సస్పెన్షన్ గురై మండలం లో ఒక పాఠశాలనందు జాయిన్ అయిన ఉపాధ్యాయుడికి సూపర్వైజర్ డ్యూటీ కేటాయించడం అనుమానాలకు తావిస్తోందన్నారు.



మండలంలోని కొన్ని పాఠశాలల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులకు జనగణన విధులు కేటాయించడంతో పాఠశాలల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో 10వ తరగతి పరీక్షలు ఉండటంతో విద్యార్థుల ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఒక్కో పాఠశాల నుండి ఒక్కరికి విధులు ఇచ్చి ఉంటే నిర్వహణలో ఇబ్బందులు ఉండేవి కావని పేర్కొన్నారు. కొంతమంది ఎన్యూమరేటర్లకు 2 నుంచి 3 బ్లాకులు, అవి కూడా వేర్వేరు గ్రామపంచాయతీల్లో కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

జనగణన సర్వే ప్రారంభమైన పది రోజుల తర్వాత కూడా బ్లాక్ రూట్ మ్యాప్ మారిందంటూ తాహసీల్దార్ కార్యాలయం నుంచి ఫోన్లు చేసి అదనపు ఇండ్ల గణన చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఎంఇఓ ఉద్దేశపూర్వకంగానే కొంతమంది మహిళా ఉపాధ్యాయులకు వారు పని చేసే పాఠశాలల నుంచి సుమారు 15 నుంచి 18 కిలోమీటర్ల దూరంలో విధులు కేటాయించడం జరిగింది. కాబట్టి సెన్సెస్-2027 విధుల కేటాయింపులో సీనియారిటీ పాటించకుండా అవకతవకలకు పాల్పడిన టేకులపల్లి మండల విద్యాశాఖాధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. వినతి పత్రం సమర్పించిన వారిలో టేకులపల్లి మండల అధ్యక్షులు హరికుమార్ ప్రధాన కార్యదర్శి టి. లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, జిల్లా కార్యదర్శి హాతీరామ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న, మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రామచంద్ర రావు చందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

**కులగణన 75 సంవత్సరాల బీసీల ఆకాంక్ష**




మన మహతి న్యూస్ ప్రతినిధి.

నారాయణ పేట జిల్లా బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యం లో అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ జాగృతి సేన తెలంగాణ రాష్ట్రం ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ జన గణన లో భాగంగా కులాల లెక్కింపు చే యకూడదని సుప్రీం కోర్ట్ కు వెళ్లినవారి కి జస్టిస్ సూర్య కాంత్ తీర్పు చెంప పెట్టని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చరిత్రాత్మక వెలువరించిందని ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోనీ ధర్మసనం తీర్పు వెనుకబడిన కులాల ప్రజలు 75 సంవత్సరాల ఆకాంక్ష ప్రతిరూపమని అన్నాడు. తర్వాత జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య మాట్లాడుతూ కులగణన నిర్వహణకు సుప్రీంకోర్ట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సామాజిక న్యాయ సాధనలో చరిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విధించిన 50 శాతం సీలింగ్ విధానాన్నీ కూడా ఎత్తివేయాలని., ఎంపికలో క్రిమిలేయర్ విధానాన్ని కూడా ఎత్తివేయాలని అలాగే వెనకబడిన వర్గాల అభ్యున్నతకు కులగణన దోహదపడుతుందని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలస్యం చేయకుండా పారదర్శకంగా కులగణన చేపట్టి చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాకే, పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలను పెంచాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బీసీ జాగృతి సేన ఉపాధ్యక్షులు గణేష్ ,నర్సింలు, నవీన్, కాశి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినం నాటికి నూతన ఆరోగ్య కార్డులు హర్షనీయం

**•మహిళా ఉద్యోగులకు,**

**•సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు**

**•న్యాయం చేయాలి**

**•తపస్ నారాయణ పేట్ జిల్లా శాఖ**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కోసం ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రతిష్టాత్మకంగాఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని నిర్ణయించినందుకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నరసింహ, రవీందర్ ప్రకటనలో స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి హెల్త్ కార్డుల జారీ కోసం డేటా బేస్ అప్డేట్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న క్రమంలో క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయ ఉద్యోగులకు ఎదురవుతున్న రెండు ముఖ్య అంశాలను అందులో తప్పకుండా చేర్చాలని ఆరు డిమాండ్ చేశారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన



వాళ్లలో సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారని వారికి ఏ విధంగా ఆరోగ్య కార్డులు అందిస్తారు, వారి పెన్షన్ నుండి ఎలా నిర్ణయం చేసుకుంటారు, వారిపై ఆధారపడిన వారిని హెల్త్ కార్డుల్లో ఎలా చూపించాలో స్పష్టత ఇవ్వలేదు. దీనిపై రిటైర్డ్ సిపిఎస్ ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అలాగే భార్యాభర్తలు ఇద్దరు



ఉద్యోగస్తులైన సమయంలో భార్య తల్లిదండ్రులను తన హెల్త్ కార్డులో చేర్పించుకోవడం కోసం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. డేటా అప్డేట్ గడువు ముగిసేలోపు వీటిపై పూర్తి స్పష్టత ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న సిపిఎస్ ఉద్యోగులకు, మహిళా ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

## రోడ్ల మరమ్మతుకు సిపిఎం బైక్ యాత్ర




మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం

మాగనూరు మండల పరిధిలోని వద్వాట్ సత్యారం కొలుపూర్ మందిపాల్ వరకు బీటీ రోడ్ పూర్తిగా పాడైపోయింది పాడైన బీటీ రోడ్డును డబుల్ రోడ్డు గా మార్చాలని ఈనెల 25 తేదీనాడు ముక్తల్ నుండి నారాయణపేట కలెక్టర్ కార్యాలయం వరకు జరుగు బైక్ యాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మక్తల్ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు, భరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రం నుండివెళ్తున్న వర్కూర్ నేరడగం ఉజ్జల్లి బైరంపల్లి వరకు, ఎన్ హెచ్ 167 వద్వాట్ నుండి మందిపాల్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రతిరోజు నిత్యం ప్రమాదాలకు గురై ప్రాణాలు పోతున్న పరిస్థితి ఉంది మండల పరిధిలోని మాగనూరు నుండి కొత్తపల్లి మీదుగా కున్సీవరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని, అదేవిధంగా మాగనూరు కట్టెల మిషన్ నుండి ఖాన్ దొడ్డి మీదుగా ఆనంపల్లి వరకు, మాగనూరు సబ్స్టేషన్ నుండి దాసరపల్లి వరకు ఫార్మషన్ రోడ్డు నిర్మాణం చేయాలని , ఎన్ హెచ్ 167 నుండి ఓబులాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణం చేయాలని మాట్లాడడం జరిగింది. ప్రస్తుతం ఉన్న బండ్ల బాటలు, నక్ష లో ఉన్న బాటలను మట్టి రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు ,ఈనెల 25న మక్తల్ నుంచి నారాయణపేట కలెక్టరేట్ ఆఫీస్ వరకు జరిగే బైక్ యాత్రలో ప్రజలు ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కే నరసింహ, వడ్డే రాజు, వడ్డే ఆంజనేయులు సత్యారం రాజు సురేష్ వెంకటేష్ దత్తు ఎండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రజల కోసం సేవలందిస్తున్న లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ గారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. తెలిపిన బంధుమిత్రులు...

హనుమకొండ జిల్లా మే 21 న్యూస్

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో అనునిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న పేరు పొందిన లావుడియా పల్లవి రాజు నాయక్ లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా కొనసాగుతున్న మీ దాంపత్య జీవితం ఎల్లప్పుడూ ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండిపోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. మీరు ఇద్దరూ ఇలాగే ప్రేమాభిమానాలతో, పరస్పర గౌరవంతో, కుటుంబ సంతోషాలతో చిరకాలం కలిసి ఉండాలని దేవుడిని ఆశీస్సులు ఉండాలని



సమాజ సేవలో, జర్నలిజం రంగంలో మీరు అందిస్తున్న సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని, మీ కుటుంబం సుఖశాంతులతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ బంధుమిత్రులు అందరూ కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి ఐశ్వర్య దించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ తాజా కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, పోరిక సుజాత గులాబ్ సింగ్, వనిత రవి నాథ్, బద్రి లచ్చి రామ్ నాయక్, లత వెంకటేష్ , భారతి చంద్రశేఖర్, శంకర్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, పర్తి నాయక్,మధు నాయక్, విమలజట్ మాల్, నారాయణ సింగ్, ధరమ్ సింగ్, జుమ్మలాల్, సర్దార్ సింగ్, మంజీ నాయక్, హేమా నాయక్, గోవర్ధన్ నాయక్, భూక్య మౌనిక మురళి నాయక్, మానస రవి నాయక్, రాణి సంతోష్, కృష్ణవేణి విఠల్ కుమార్, యామిని బాయి,పద్మ, బినీత, భారతి, వసంత, అనిత, వనిత, వసంత, విజయ, బాలు రాధిక, శ్వేతా చిట్టి, అరుణ, సునీత, సునీత మోహన్, బాలమణి రాజేందర్, ఝాన్సీ యాకూబ్, స్వర్ణ వినోద్ రజిత రవీందర్, అజ్మీర వెంకటేష్, బిల్డర్ రాజు నాయక్ రాధ, రాజేశ్వరి, విజయ్ రాజేశ్వరి, రజిత కిరణ్, భవాని కిషోర్, కమల రమేష్, అనిషా పాపా, ప్రమోద్ నాయక్, విమల, వసంత, వెంకట్, రఘు, దీపిక రాజేష్, కళ్యాణ్,ధన్ రాజ్ నాథ్, ధరణి, శ్రీజ, సుమ శ్రీ, జయశ్రీ, జీవన శ్రీ, సేవాగ్,హాసిని, చైతన్య రాథోడ్, అర్జున్ రాథోడ్, గీత కిరణ్ భారతి తేజ రజిని రవీందర్, పద్మ, పవన్, శివ, రవి, మనీ,



వీరమ్మ, చంద్రకళ కిషన్ నాయక్, బుజ్జమ్మ లక్ష్మణ్, మొదలైన బంధుమిత్రులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. తెలిపిన ప్రతి ఒక్కరికి మీడియా మిత్రులకు ప్రజా నాయకులకు బంధుమిత్రులకు సింగర్లకు రాజకీయ నాయకులకు వివిధ కుల సంఘాల నాయకులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న లావుడియా పల్లవి రాజు నాయక్ దంపతులు

## కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.



రుద్ర సముద్రం గ్రామంలో కంటి శస్త్ర చికిత్స చేసుకున్నవారికి మందులు, కళ్లద్దాలు, పండ్లుడ బ్రెడ్లు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి...మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ వాకిటి శ్రీహరన్న సేవాసమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను కంటి సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. రుద్ర సముద్రం గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో రుద్రసముద్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరం లో శస్త్ర చికిత్సలు చేసుకున్న వారిని గ్రామంలో మంత్రి కలిసి జాగ్రత్తలు చెప్పడంతో పాటు మందులు, పండ్లుడ బ్రెడ్లు అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటికే వందలాది మంది కి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు అందించామని వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ తెలిపారు. వైద్యః కోసం మంత్రి వాకిటి శ్రీహరి అహర్నిశలు కృషి చేస్తున్నారని, దసరావరకు 150పడకల ఆసుపత్రి ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. మక్తల్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి గారి కి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, , సర్పంచ్ లింగప్ప, ఉప సర్పంచ్ రామ్ లింగప్ప, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అద్వానపు రహదారులకు మోక్షం ఎప్పుడు?

**•సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.....**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

ఊట్కూర్ మండల పరిధిలోని పులిమామిడి,బిజ్వార్,అవసలోని పల్లి,పెద్ద జట్రం గ్రామాల మధ్య గల రోడ్డుతో పాటు మగ్ధంపూర్,ఉట్కూర్ గ్రామాల మధ్య గల రోడ్డు అధ్వానంగా మారిందని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో



ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారులే కాకుండా కొల్లూరు గేట్ నుంచి కొల్లూరు గ్రామం వరకు అదేవిధంగా మక్తల్ నారాయణపేట రహదారి అధ్వానంగా మారిందని ఆయన తెలిపారు. అధ్వానంగా మారిన ఈ రహదారులపై వాహనదారులకు ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులకు మరమ్మతులు చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిద్రమత్తు వీడి తక్షణమే రహదారులకు మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**•అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, తాగునీరు, రహదారులపై వినతిపత్రం సమర్పణ.**

**సంగారెడ్డి, మే 21,మన మహతి న్యూస్ :**
చింత ప్రభాకర్ నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రోడ్లు, విద్యుత్, విద్యా సదుపాయాలు తదితర అంశాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.
ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.5 కోట్లతో నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఎమ్మెల్యే కలెక్టర్‌కు అందజేశారు. మాజీ సర్పంచులకు సంబంధించిన 15వ ఫైనాన్స్ నిధులను వెంటనే గ్రామపంచాయతీలకు సమాన ప్రాధాన్యతతో విడుదల చేయాలని కోరారు.
రైతు సమస్యలపై ప్రత్యేకంగా స్పందించిన ఎమ్మెల్యే, జొన్నలు, మక్కలు, శనిగల కొనుగోళ్లు నిలిచిపోయాయని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారని, గన్నీ బ్యాగుల కొరత, లారీల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
చేర్లగోపులారం, ముబారక్‌పూర్-ఏ గ్రామాల్లో తాగునీటి



సమస్య తీవ్రంగా ఉందని పేర్కొంటూ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ముబారక్‌పూర్-ఏ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు మోరం రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.
ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎమ్మెల్యే కోటా కింద 40 శాతం కేటాయింపులు చేయాలని కోరగా, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన సదాశివపేట ఎంపీపీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.
నర్సింగ్ కాలేజీకి అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటు చేస్తే వెంటనే వినియోగంలోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే చీనా× రోడ్డు పనులు, సంగారెడ్డి బైపాస్ వద్ద హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న 80 అడుగుల రహదారి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని కోరారు.
మునిదేవునిపల్లి గ్రామ అవసరాల కోసం 20 ఎకరాల



భూమి కేటాయించాలని, సదాశివపేట, సంగారెడ్డి, రాజంపేట, పెద్దాపూర్, అరుట్ల ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. 2026-27 సంవత్సరానికి రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.
కంది మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి భూమి కేటాయించాలని, సంగారెడ్డి, సదాశివపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సంగారెడ్డిలో మినీ హజ్ హౌస్ పనులకు అదనపు నిధులు విడుదల చేయాలని, అమృత్ పథకం పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.
బేగంపేట్ గ్రామంలో గ్రామకంఠం భూములపై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, ఇంద్రకరణ్, కంది, అరుట్ల, ఫసల్వాడి ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ కింద రైతులకు కేటాయించాల్సిన 600 గజాల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. సంగారెడ్డి -- మదీనగూడ ఎన్‌హెచ్ఏఐ రహదారి పనులను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు.

# గీతంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ సదస్సు

**•ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అరవింద్ సహాయ్, ముఖ్య వక్తగా డాక్టర్ ఇమంది శంకరరావు**

**సంగారెడ్డి, మే 21,మన మహతి న్యూస్**
:భారతదేశంలో ప్రాక్టీస్-ఆధారిత విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ బిజినెస్ జూన్ 26-27 తేదీలలో పాప్ కాన్ 2026 పేరిట ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రెండు రోజుల సదస్సును నిర్వహించనుంది. ఆచరణాత్మక విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణుల కోసం భారతదేశపు మొట్టమొదటి ప్రత్యేక సదస్సుగా దీనిని అభివర్ణిస్తూ, గీతం సెంటర్ ఫర్ బిజినెస్ ఎంగేజ్ మెంట్ చైర్ పర్సన్ డాక్టర్ జోసెఫ్ పాల్ గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సు దేశంలో ఆచరణాత్మక విద్యావేత్తల కోసం ఒక జాతీయ ఉద్యమానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడ్డారు.
ఈ సదస్సుకు మేనేజ్ మెంట్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ గుర్గావ్ డైరెక్టర్, బిర్లానూ లిమిటెడ్, టాటా ఏఐఏ, మ్యాటర్, బ్రాండ్ స్కేప్స్, వర్ధమాన్ లలో స్వతంత్ర డైరెక్టర్ గా ఉన్న ప్రొఫెసర్ అరవింద్ సహాయ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఎండీఐ గుర్గావ్ మాజీ చైర్మన్, జీఎంఆర్ గ్రూపు స్వతంత్ర డైరెక్టర్ డాక్టర్ ఇమంది శంకరరావు ముఖ్య వక్తగా కీలకోపన్యాసం చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.
ఆచరణాత్మక విద్యకు భారతదేశంలో పెరుగుతున్న డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ నైపుణ్యాన్ని విద్యా రంగానికి తీసుకువచ్చే నిపుణులకు అవసరమైన పరికరాలను అందించడానికి, వారిని అనుసంధానించడానికి, సాధికారత కల్పించడానికి పాప్ కాన్ 2026 రూపొందించామన్నారు. ఈ సదస్సులో ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు, కీలకోపన్యాసాలు, కార్యశాలలు, నెట్ వర్కింగ్ అవకాశాల ద్వారా ఆచరణాత్మక నిపుణులు, విద్యావేత్తల ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని డాక్టర్ జోసెఫ్ తెలిపారు.
పరిశ్రమ నుంచి విద్యారంగానికి మారడం, ఆచరణాత్మక నిపుణుల అంతర్దృష్టులను విద్యాపరమైన కఠినత్వంతో అనుసంధానించడం, కేస్ స్టడీస్, కేస్ లెట్లకు సహకరించడం, విద్యా రంగంలో వృత్తి అవకాశాలను అన్వేషించడం, నిర్మాణాత్మక పరివర్తన ప్రణాళికలను రూపొందించడం, ఉన్నత విద్యలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను అర్థం చేసుకోవడం వంటివి ఈ సదస్సులోని ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, ఆచరణాత్మక నిపుణుల మధ్య పరిచయాలు, సహకారం, పరస్పర సంభాషణకు కూడా వీలుకల్పిస్తుందన్నారు.
ఈ సదస్సు ముఖ్యంగా ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీసు, అసిస్టెంట్ లేదా అసోసియేట్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్, అనుబంధ అధ్యాపకులు, అతిథి ఉపన్యాసకులు, బోధనపై ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు, విద్యా రంగంలో వృత్తిని ఆశించే నిపుణులు, కార్పొరేట్ శిక్షకులు, కన్సల్టెంట్లు, అలాగే విద్యా సంస్థల డీన్లు, డైరెక్టర్లు, రిక్రూటర్లకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ జోసెఫ్ పాల్ వివరించారు.
ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ అలేఖ్య మారంను ఏఎవవవస్త్రఖుఎ.వసబ కు ఈ-మెయిల్ ద్వారా కానీ, లేదా 96500 89575కు ఫోన్ చేయడం ద్వారా గానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

# తిరువూరు తంగెళ్ల బీడు గుడి అక్రమ నిర్మాణం - పశువుల సంత రహస్య పాట - కనుమూరు దళిత మహిళ భూ సమస్య లు కు - పరిష్కారం చూపించాలి

**•లేదంటే నిరసన దీక్ష చేపడతా - త్వరలోనే జడ శ్రావణ్ కుమార్ అడ్వకేట్ ను కలుస్తా!**
**ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా వాసం!**

**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ**
**తిరువూరు న్యూస్,మే. 22**
అక్రమాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తారా !
మీ అక్రమ కేసులకు భయపడేది లేదు!
అక్రమణ దారులను అక్రమాలకు సహకరిస్తున్న ఏ ఒక్క అధికారిని వదిలేదే లేదు!
త్వరలోనే (ఎక్స్ జడ్జి)హైకోర్టు అడ్వకేట్ జడ శ్రావణ కుమారును ఆశ్రయిస్తా!
ఈ ప్రాంతం కాదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు!
నేను పాకిస్తాన్ నుంచి రాలేదు కబ్జాలు చేయడం లేదు!



అక్రమ ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు అంతకంటే నిర్మించడం లేదు!
నిరుపేద ప్రజల కోసం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మీలాంటి నాయకులకు సహకరిస్తున్న!
అధికారులను ప్రశ్నిస్తు పై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళుతున్నాను!
నీకు చేతనైతే కలెక్టర్ వారిని
ఈ సైట్ మీదకు తీసుకురండి!
పై ఉన్నత అధికారితో సరైన నివేదికను చెప్పించండి!
తప్పుడు నివేదికనిచ్చిన నగర పంచాయతీ కమిషనర్ కలెక్టర్ ముందు సమాధానం చెప్పాలి!
దళిత మహిళా భూమి కబ్జా విషయంపై కబ్జాదారులకు



కొమ్ముకాస్తున్న!
గంపలగూడెం మండలం తాసిల్దారు వారు కలెక్టర్ వారి ఎదుట సరైన సమాధానం చెప్పాలి!
అవినీతి అక్రమాలు పై సరైన సమాధానం చెప్పే వరకు నిరసన దీక్షకు సిద్ధంగా ఉంటా!
ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా వాసం!

# పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు పై బిఆర్ఎస్ పాదయాత్ర

**...మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ..**
పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు పై బిఆర్ఎస్ పాదయాత్ర అనగానే హడావుడి స్టార్ట్ చేశార ని వెంటనే సీఎం రివ్యూ చేశారు ఇరిగేషన్ అధికారులు లేకుండా సీఎం రివ్యూ చేస్తే ఏం లాభంలిఅని చెప్పారు రెండున్నరేళ్లలో రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నార ని పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టుతోనే మా బ్రతుకులు ముడిపడి ఉన్నాయ ని గత ప్రభుత్వంలో జూపల్లి కృష్ణారావు మంత్రిగా ఉన్నార ని రైతు బంధు లేదు,విత్తనాలు సరిగా ఇవ్వడం లేద ని మేము పాదయాత్ర బరాబర్ స్టార్ట్ చేస్తాముమేము చేసిన పనులను ప్రజలకు చూపిస్తామ ని వివరించారు పాలమూరు,రంగారెడ్డి ద్వారా ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిందేలిఅని నార్లాపూర్,ఏదుల రిజర్వాయర్లు 95 శాతం పూర్తి అయ్యాయికాలువలు దాదాపు 98 శాతం బిఆర్ఎస్ హయాంలో పూర్తి చేశాము లికాంగ్రెస్ వచ్చిన తర్వాత టెండర్లు క్యాన్సల్ చేశార ని ధ్వజమెత్తారు ఏపీలో చీఫ్ సెక్రెటరీగా పని చేసిన ఆదిత్య నాథ్ దాస్ ను సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా పెట్టుకున్నార ని తెలంగాణ,ఏపీ విభజన నీళ్లు,ఉద్యోగాల కోసం జరిగింది ఆదిత్య నాథ్ దాస్ తో తెలంగాణకు నష్టం జరుగుతోంద ని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డికి ఇరిగేషన్ సలహాదారుగా ఎవరూ దొరకలేదా...?కాంగ్రెస్ ఏం చేసిందో మీరు పాదయాత్ర చేసి చూపించండ ని పాలమూరు జిల్లా నాశనం కావాలా...?
పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరా ఎండిపోకుండా కేసీఆర్ ప్రాజెక్టులను డిజైన్ చేశార ని అన్నారు జనవరిలోనే జూరాల ఎండిపోయింద ని జూరాల నుంచి నీళ్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారుశ్రీశైలం నుంచి మే నెలలో నీళ్లు లిఫ్ట్ చేసుకోవచ్చు పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు టెండర్లను రీ కాల్ చేయండ ని డిమాండు చేశారు ఏపీ ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం ఒక్కటి అయ్యాయిఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో చనిపోయిన వారి జాడ ఇప్పటి వరకు లేద ని సీఎం రేవంత్ రెడ్డిని చరిత్ర క్షమించదు మా పాదయాత్ర జూన్ లో ఉంటుంద ని అన్నారు త్వరలోనే తేదీ ప్రకటిస్తాము పాలమూరు జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రశ్నించాల ని తెలంగాణపై బాధ్యత లేని


## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో ఎం జి ఎం చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





**వరంగల్ జిల్లా మే 21 న్యూస్**
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మమ్మద్ ఆయుబ్ ఆధ్వర్యంలో ఎంజీఎం చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతి, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ఐక్యత, సామరస్యానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ వరంగల్ జిల్లా గుగులోత్ రవీందర్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు

## జాటోత్ విజయ లక్ష్మణ్ నాయక్ పుణ్య దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన లావుడియా పల్లవి రాజు నాయక్






**మార్కాపురం జిల్లా మే 21 న్యూస్**
విజయ లక్ష్మణ్ నాయక్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, నిగర్వి, శాంత స్వభావులు, అందర్నీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి శ్రీ జాటోత్ లక్ష్మణ్ నాయక్ శ్రీమతి విజయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ =ఔూడూ తమ సుదీర్ఘమైన, నిబద్ధతతో కూడిన సేవల అనంతరం పదవీ విరమణ పొందిన తర్వాత అదే నెలలో విజయ లక్ష్మణ్ నాయక్ వివాహ మహోత్సవం సందర్భంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు
మీరు పదవిలో ఉన్నా లేకున్నా ఒకేలా ఉండే అరుదైన వ్యక్తి. హోదా తలకెక్కనివ్వని నిగర్వం, చిరునవ్వుతో అందర్నీ పలకరించే ఆప్యాయత,ఇవే మిమ్మల్ని అందరివాడిగా నిలిపాయి.
40 ఏళ్ల పాటు మీరు నిర్వర్తించిన బాధ్యతలో నిజాయితీ ఉంది, నిబద్ధత ఉంది. పదవి నుంచి విరమించినా, మీలోని మంచితనానికి విరామం లేదు.
మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యుల మధ్య హాయిగా, ఆనందంగా గడపాలని మనసారా కోరుకుంటున్నాము లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, భూక్య జ్యోతి కృష్ణ, సుజాత పరశురాం, కోర్ర భారతి ధరమ్ సింగ్, లావుడియా సరిత గణేష్,భూక్య లావణ్య చరణ్ సింగ్, శిరీష రాందాస్, రేణుక రాజన్న, మౌనిక రమేష్, యశోద రాజన్న, సునీత చరణ్ సింగ్, మమ్మీ ధరమ్ సింగ్, సౌజన్య రవి, సుమలత సునీల్, దీపిక రాజేష్, లత అనిల్, అమల నాగరాజు, గంగోత్రి విమల్,నగేష్, రజిత రాకేష్ రితేష్,రోహిత్, అఖిల రాహుల్ సింగ్, నందిత నాగార్జున, రాహుల్,పృథ్వి, శశి,పృథ్వి, సురేష్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ

- మహారాష్ట్ర ప్రభుత్వం బంజారాలకు ఎస్టీ హోదాకు సిద్ధం ....
- మహారాష్ట్ర గవర్నర్
- కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు....

తెలంగాణ ప్రభుత్వ మాజీ మంత్రివర్యులు అమర్ సింగ్ తిలావత్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ గౌరవ అధ్యక్షులు, మహారాష్ట్ర గవర్నర్ గారిని కలిసి మహారాష్ట్ర బంజారాలకు రాజ్యాంగ అధికరణ 342 ప్రకారం షెడ్యూల్ ట్రైబ్ హోదా కల్పించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మహారాష్ట్ర శాఖ నాయకులు రాజు నాయక్ ఏఐ బి ఎస్ ఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు, రాజేష్ రాథోడ్ మాజీ ఎమ్మెల్సీ, బాబురావు పవర్, సుభాష్ తంవర్, రాదేశాం ఆడే, రామారావు మహారాజ్ భటేగాంవంకర్, రవి రాథోడ్, ప్రకాష్ చౌహాన్ తదితరులు కలసి వినతి పత్రం సమర్పించారు.

దక్కన్ పీఠభూమి ప్రాంతం అంతట మధ్యయుగ కాలం నుండి నివసిస్తున్న బంజారా సమాజం ప్రత్యేక భాష, వేశ ధారణ, సాంప్రదాయము, ఆచార వ్యవహారాలు, వంశ నిర్మాణం మరియు తండాలు అనే ప్రత్యేక నివాస వ్యవస్థను కలిగిన గిరిజన సాంప్రదాయ సమూహమే బంజారా సమాజం.

పూర్వ హైదరాబాద్ సంస్థానం, సెంట్రల్ ప్రావిన్స్ మరియు బేరార్ రాజ్య పరిపాలన రికార్డుల్లో 1891 నుండి 1941 వరకు జరిపిన జన గణన నివేదికలలో వీరి చారిత్రిక ఉనికి విస్తృతంగా నమోదు చేయబడింది.



హైదరాబాద్ ప్రభుత్వం, సెంట్రల్ ప్రావిన్స్ మరియు బేరార్ ప్రభుత్వం 1950లో రాజ్యాంగ ఆర్డర్లో బంజారాలను షెడ్యూల్ ట్రైబ్స్ లో చేర్చాలని మొదట సిఫారసు చేశాయి అయితే సమాజాన్ని ఏ మానవ శాస్త్రం లేదా జాతి విభేదాల కారణంగా కాకుండా వలస పాలనలోని క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ 1871 ప్రకారం నోటిఫికేషన్ కారణంగా బంజారా సమాజాన్ని షెడ్యూల్ ట్రైబ్ గా గుర్తించకుండా మిగిలిపోయింది , ఈ విషయాన్ని వివిధ కమిటీలు సిఫారసు చేస్తూ ఈ మినహాయింపు సామాజిక సాంస్కృతిక విభేదాల వల్ల కాకుండా పరిపాలన నిర్లక్ష్యం వల్ల జరిగిందని కావున షెడ్యూల్ ట్రైబ్ హోదా పునరుద్ధరణకు తిరిగి పరిశీలించాలని వివిధ కమిటీలు పేర్కొన్నాయి. అమర్ సింగ్ తిలావత్ గారు చివరిగా గవర్నర్ గారితో విన్నవిస్తూ మహారాష్ట్రలోని బంజారా సమాజాన్ని షెడ్యూల్ ట్రైబ్ జాబితాలో చేర్చడం కొత్త రాయితీ కాదు, బ్రిటిష్ పరిపాలనలో జరిగిన చారిత్రక తప్పిదం మరియు పరిపాలన నిర్లక్ష్యాన్ని సరిదిద్ద చర్య మాత్రమే.



కావున బంజారాలను షెడ్యూల్ ట్రైబ్ హోదా కల్పించడం రాజ్యాంగ సమానత్వం సామాజిక ఆర్థిక అభివృద్ధి మరియు ఈ ప్రాచీన ఆదివాసి సమాజానికి దేశవ్యాప్తంగా సమాన హక్కులను కల్పించటమే, కావున రాజ్యాంగంలోని 342 అధికరణ ప్రకారం మహారాష్ట్రలోని బంజారాలను తక్షణమే షెడ్యూల్ ట్రైబ్ హోదా కల్పించుటకు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్ చేయాలని విన్నవించారు.

# జూన్ 2 లోగా హామీలు అమలు చేయాలి: కల్వకుంట్ల కవిత.

- ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- ప్రైవేట్ స్కూల్స్ ఫీజు నియంత్రణకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి హెచ్చరిక.

**సంగారెడ్డి, మే 21,మన మహతి న్యూస్ :** కల్వకుంట్ల కవిత గురువారం హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం భారీ చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లోగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. జూన్ 2 నాటికి హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వంపై మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నాయని మండిపడ్డ కవిత, ఫీజు నియంత్రణకు జూన్ నెలలోనే ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. పలుమార్లు




డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.

రైతుల సమస్యలపైనా ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి, సన్న వడ్లకు ప్రకటించిన బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రేడ్–బీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని




ఆరోపించారు. రైతుల పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాడుతుందని స్పష్టం చేశారు.

కుత్బుల్లాపూర్ నుంచే పార్టీ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని కవిత ధీమా వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన బలమైన శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. 20 ఏళ్ల క్రితం నిర్మించిన అమరుల స్థూపాన్ని ఇప్పటికీ ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. జూన్ 2 లోగా ప్రభుత్వం ఆవిష్కరించకపోతే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తామే ప్రారంభిస్తామని హెచ్చరించారు.

పార్టీ జెండా రూపకల్పనపై కూడా కవిత వివరణ ఇచ్చారు. పసుపు రంగు బీసీలు, ఆదివాసీలను, నీలి రంగు కార్మికులు, ఎస్సీ, ఎస్టీలను, పచ్చ రంగు పర్యావరణం మరియు మైనార్టీలను సూచిస్తుందని తెలిపారు. అన్ని వర్గాలను ప్రతిబింబించేలా తెలంగాణ రక్షణ సేన జెండాను రూపొందించామని చెప్పారు.

టీఆర్ఎస్ అధికారంలోకి వస్తే విద్య, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. యువతకు రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు అందించి స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాలకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ

## టీజిఐఐసి ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి, మే 21,మన మహతి న్యూస్ :** భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు.



టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కులో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.



ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, యువతకు అవకాశాలు కల్పించడంలో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేయడంలో రాజీవ్ గాంధీ చేసిన. కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి లో నిర్మలా జగ్గారెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, సి డి సి చైర్మన్ గడిలా రామ్ రెడ్డి,సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కూన సంతోష్, ప్రభు గౌడ్ , కౌన్సిలర్లు తోపాజి వీణ హరీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనముగా స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35.వ వర్ధంతి నివాళులు




**మన మహతిప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.22** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో తిరువూరు మండల,పట్టణ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 35.వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన ప్రధానమంత్రిగా ఈ దేశానికి చేసిన సేవలను గూర్చి కీర్తిస్తూ శాస్త్ర ,సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసి,ఐటీని తీసుకొని వచ్చి దేశ పురోగతికి కృషిచేసిన మహనీయుడని 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థలను బలోపేతం చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడని,వయోజనులకు 18.సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన మహా నాయకుడని, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ హత్యానంతరం అనివార్య పరిస్తితులలో అతి పిన్న వయసులో ప్రధానమంత్రి పదవిని చేపట్టి ఆ పదవికి వన్నెతెచ్చిన మహానేత స్వర్గీయ రాజీవ్ గాంధీ అని తిరువూరు మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు కీర్తించినారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ డి.సి.సి. ప్రధాన కార్యదర్శి కొత్తగుండ్ల గోపాలకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు,ఇజ్జాడ జగన్నాధ రావు,తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ ఇంచార్జ్ చిన్నంశెట్టి నాగేశ్వరరావు,చావల రంగయ్య, గంధం శ్రీనివాసరావు,షేక్ పందు, గరికపాటి నరసింహారావు, కుదరవల్లి రమణారావు, తదితరులు పాల్గొనినారు.

# సింగవరంలో మూడో గురువారం పర్యటన







స్థానిక మండలంలోని సింగవరం గ్రామపంచాయతీ నందు గురువారం 'ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" కార్యక్రమం ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని భూ సమస్యలు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను స్వీకరించి వాటి పరిష్కార దిశగా తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతుల నుండి 10 వినతలు అందగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రీసర్వే డీటీ, దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి పాటి సత్యనారాయణ, విలేజ్ సర్వే ప్రతిభ, వీఆర్వో గంగరాజు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో సాయి ప్రియాంక కాలనీ కి మోక్షం..

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన టిడిపి నేతలు..






తూర్పుగోదావరి జిల్లా గోకవరం పంచాయతీ పరిధిలోని సాయి ప్రియాంక కాలనీకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో సీసీ రోడ్డుకు స్థానిక టిడిపి నేతలు శంకుస్థాపన కార్యక్రమం చేశారు.. ఏళ్ల తరబడి సాయి ప్రియాంక కాలనీ వాసుల అవస్థలను చూసి తక్షణమే ఆ కాలనీకి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశించారు .. అధికారులు స్థానిక నాయకులు కొబ్బరికాయ కొట్టి రోడ్డుకు శ్రీకారం చుట్టారు ..సుమారు 50 లక్షల రూపాయలు వ్యయంతో సిసి రోడ్డు వేయడానికి ముందుకు రావడంతో కాలనీవాసులు రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు..20 ఏళ్ళ నుంచి పడుతున్న ఇబ్బందులకు నేటితో మోక్షం కలిగించారనీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.. కాలనీలోకి సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులతో స్థానిక టిడిపి నాయకులు కొబ్బరికాయలు కొట్టారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు , మాజీ జెడ్పిటిసి బోసు బాబు, నీటి సంఘం అధ్యక్షులు ఉంగరాల రాము, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మను దొర , మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జిబాబు, ఆచంట రాజు, తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

# అడవి తల్లి బాటకు నోచుకోని వెంకటరెడ్డి పల్లి హరిజనవాడ

## పార్టీలు మారిన పాలకులు మారిన హరిజనవాడ రోడ్డు దుర్భరం





రైల్వే కోడూరు న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి పల్లె గ్రామం హరిజనవాడ రోడ్డు పార్టీలు మారిన పాలకులు మారిన కంప్యూటర్ కాలం వచ్చిన వెంకటరెడ్డి పల్లె హరిజనవాడ రోడ్డు దిక్కులే దే ద్విచక్ర వాహనదారులు( బైస్కిల్) సైకిల్ వాహనదారులు ఆటోల వాహనదారులు వ్యవసాయ ట్రాక్టర్లు మొదలగు వాహనాలు నిత్యముఈ బాటన వెళుతున్న దాదాపు 60 కుటుంబాలు నివాసం ఉన్నా వెంకటరెడ్డి పల్లె హరిజనుల గ్రామము నుండి సిమెంటు రోడ్డుకు నోచుకోని తారు రోడ్డుకు నోచుకోని దుర్భర పరిస్థితి ప్రభుత్వం హరిజనుల గ్రామాలకు గిరిజనుల గ్రామాలకు మొదట ప్రాధాన్యతగా రోడ్లను ఏర్పాటు చేయాలి అంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వరాలు అందించిన వెంకట రెడ్డి పల్లె హరిజనవాడకు అందని అడవి తల్లి బాట

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా గుర్తించి అడవి తల్లి బాట ప్రసాదించాలని గ్రామంలోని

మహిళ లోకం ప్రత్యేకంగా కోరుతున్నారు.

# కుటుంబ సమేతంగా శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిస్వామివారి దర్శనం అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు తోఆలయ అధికారులు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారుదర్శనం అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ హిందూ ధర్మానికి, సనాతన ఆచార వ్యవహారాలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందనీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందనీరాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించాననీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నాం

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com